క్లుప్తంగా

నోట్ పుస్తకాల పంపిణీ



విద్యారణ్యపురి: హనుమకొండలోని టీచర్స్ కాలనీ ఫేజ్ –1లోని కమ్యూనిటీ హాల్‌లో పేద విద్యార్థులకు ఎన్ఆర్ఐలు డోలి సరిత, కైరం కొండ గిరి అందజేసిన రూ.లక్ష విలువ గల నోట్ పుస్తకాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని ప్రశంసించారు. టీచర్స్‌కాలనీ ప్రగతిమిత్ర కాలనీ అధ్యక్షుడు రాంరెడ్డి, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, ప్రగతిమిత్ర బాధ్యులు డోలి రాజలింగం, బేరి సత్యనారాయణ, డాక్టర్ ఇమ్మడి పుల్లయ్య, మధుకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఖిలా వరంగల్: వరంగల్ నగరానికి చెందిన ఆల్ టూవీలర్ సీనియర్ మెకానిక్ కడారి శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. వరంగల్ ఫోర్ట్‌రోడ్డులో బాధిత కుటుంబ సభ్యులను ఖమ్మం జిల్లా ఆల్ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగాల కొండల్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు, ఉపాధ్యక్షుడు ఎండీ.జాఫర్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి బుల్లెట్ అన్వర్, తల్లాడ అధ్యక్షుడు కోడూరు నరసరావు, ఉపాధ్యక్షుడు పెనుకొండ నాగరాజు, రామన్న, శ్రీను, కిషన్, బషీర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ రిటైర్డ్ ఆర్ఎస్సై జానీమియా(71) అనారోగ్య సమస్యలతో ఆదివారం మృతి చెందాడు. జానీమియా మృతదేహాన్ని రిటైర్డ్ పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రంగరాజు ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఇనుగాల జోగిరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి భార్య గౌసియాబేగం, కుమారులను పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో గంగపురం మధుసూదన్‌గౌడ్, ఎంఏ.ఖాదర్, ఎస్‌డీ.ఖాజా, ఎస్‌డీ.పాషా, ఎండీ.సర్వర్, ఎండీ.జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘాల ఐక్యవేదిక మండల కమిటీ ఎన్నిక



సురేందర్‌రెడ్డి, అధ్యక్షుడు

హసన్‌పర్తి: రెడ్డి సంఘాల ఐక్యవేదిక హసన్‌పర్తి మండల కమిటీని ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వీసం సురేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులుగా బండ సాయిరెడ్డి, వీసం రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా చిదరాల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా పాడి మల్లారెడ్డి, ఆదిరెడ్డి, ఇనుగాల రామ్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా బిల్లా ఉదయ్‌కుమార్ రెడ్డి, జీవన్‌రెడ్డి, పెద్ది మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడిగా బండ దేవేందర్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు గోపు జయపాల్‌రెడ్డి తెలిపారు.

స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యవర్గం



రాజేందర్, అధ్యక్షుడు

హసన్‌పర్తి: రెడ్డిపురం స్విమ్మింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తోట వీరస్వామి, అధ్యక్షుడిగా అంకతి రాజేందర్, ఉపాధ్యక్షులుగా కట్టస్వామి, సముద్రాల మధు, కార్యదర్శిగా ఎంజాల మల్లేశం, కోశాధికారిగా మంగనూరి మురళి, సలహాదారులుగా బొంగు అశోక్, తోట వెంకన్న, మొగిలి, వీరన్న, శ్రీనివాస్, నరేష్ ఎన్నికయ్యారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత



ఎంజీఎం: పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితుడికి పోలీసులు అప్పగించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గత నెలలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను మట్వాడ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ (సీఈఐఆర్) ద్వారా కనిపెట్టి బాధితుడు ఎండీ.రబ్బానికి ఆదివారం ఇన్‌స్పెక్టర్ అందజేశారు.

ఆలయ స్థలంపై పెద్దల కన్ను

- పాత కమిటీ రద్దు.. కొత్త కమిటీ కోసం సమావేశం
- కొత్త కమిటీలో ఫైనాన్సర్లు, వ్యాపారులు, కబ్జా రాయుళ్లు..?
- రాజకీయ నేత జోక్యంతో సమావేశం వాయిదా

కాశిబుగ్గ: కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ దేవస్థానం పక్కనే ఉన్న విలువైన స్థలంపై వివాదం నెలకొనడంతో ఇరువర్గాలు కోర్టును ఆశ్రయించాయి. ఆ స్థలంపై కన్నేసిన కొంతమంది కాశిబుగ్గ పెద్దలు.. ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు ఆలయ అభివృద్ధి కమిటీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో కొంతమంది స్థానికులు స్వచ్ఛందంగా జోక్యం చేసుకుని ఉత్సవాల నిర్వహణలో పాలు పంచుకుంటున్నారు. నిస్తేజంగా ఉన్న కమిటీ స్థానంలో ఉత్సాహంగా పనిచేస్తున్న వారితో నూతన కమిటీ ఏర్పాటు చేసుకునేందుకు ఆదివారం స్థానికులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటుపై చర్చ జరుగుతుండగా అధికార పార్టీకి చెందిన నాయకులు సుమారు 200మందికి పైగా వచ్చి సమావేశంలో జోక్యం చేసుకుని పాత కమిటీతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన కమిటీలు కాకుండా ఫైనాన్సర్లు, బిల్డర్లు, వ్యాపారులతో పాటు దందాలు చేసే వారితో కూడిన కమిటీ వేసేందుకు అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతలతో పాటు ×ఆ నలుగురు¤ సిద్ధమయ్యారు. దీంతో ఆలయ అభివృద్ధికి నిత్యం తోడ్పాటు అందిస్తున్న వారితో కాకుండా గుడి అభివృద్ధిలో ఎన్నడూ పాల్గొనని వారితో కమిటీ వేసే ప్రయత్నాలతో ఇరువర్గాల మధ్య భేదాభిప్రాయలు వచ్చాయి. ఆలయానికి సంబంధలేని వ్యక్తులు, ఐపీ పెట్టిన వ్యక్తులు, రౌడీ షీటర్లు, కబ్జాదారులు ఈకమిటీలో భాగస్వామ్యం అవుతున్నారని వాట్సప్ గ్రూపుల్లో వైరల్ కావడంతో పాటు స్థానికుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. సమావేశంలో పాల్గొన్న నాయకులు తమ ముఖ్య నేతకు ఈ సమాచారం అందించడంతో కొత్త కమిటీ వేయడాన్ని వాయిదా వేయాలని ఆదేశాలు జారీ కావడంతో వచ్చే ఆదివారం నాటికి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ అభివృద్ధికి నిత్యం పాల్పడుతున్న వారితోనే కమిటీ ఏర్పాటు చేయాలని ఎలాంటి రాజకీయ జోక్యం చేసుకోవద్దని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



సమావేశమైన నాయకులు, స్థానికులు

నేడు గురుపౌర్ణమి వేడుకలు

నరగంలో పలు అమ్మవారి దేవాలయాల్లో శాకంబరి ఉత్సవాలు

హన్మకొండ కల్చరల్: ఆషాఢ శుద్ధ పూర్ణిమనే వ్యాస పూర్ణిమ అంటారు. వేద సంహితలను రాసిన వ్యాస భగవానుడిని పూజిస్తారు. వ్యాస భగవానుడు వ్యక్తి కాదని, గురువు మాత్రమేనని భావించేవారు గురు పౌర్ణమిగా జరుపుకుంటారు. సాయిభక్తులు సాయి మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నదీ తీరాల్లో నివసించేవారు నదీస్నానాలు చేయడం శ్రేష్ఠంగా భావిస్తారు. హనుమకొండ బస్టాండ్ సమీపంలోని షిర్డీ సాయిబాబా మందిరం, కేయూసీ రోడ్డు యాదవనగర్‌లోని సాయిబాబా ఆలయం, పద్మాక్షినగర్‌లోని సాయిబాబా ఆలయం, భద్రకాళి దేవాలయం సమీపంలోని సాయిబాబా మందిరంలో సోమవారం గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఉత్సవాలు నిర్వహించనున్నారు.

దేవాలయాల్లో శాకంబరి ఉత్సవాలు

సోమవారం ఆషాఢ శుద్ధపూర్ణిమను పురస్కరించుకుని హనుమకొండలోని హనుమద్గిరి పద్మాక్షి దేవాలయంలో, జ్ఞాన సరస్వతిదేవి పీఠంలో ఉత్సవాలు జరుగుతాయని, జ్ఞానదా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రకాళి ఆర్చిగేట్ వద్ద రాత్రి 8గంటలకు అన్నప్రసాదాల వితరణ జరుగుతుందని పీఠం ఆచార్యులు పవన్‌కుమార్ తెలిపారు. వరంగల్‌లోని ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి దేవాలయంలో సాయంత్రం పౌర్ణమి పూజ, అమ్మవారికి శాకంబరి అలంకరణ అనంతరం భోజన ప్రసాదాలు అందజేస్తామని ఆలయ చైర్మన్ వి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



ముస్తాబైన షిర్డీ సాయిబాబా మందిరం

బహుజన తెలంగాణకు ఉద్యమించాలి

హన్మకొండ: బహుజన తెలంగాణకు ప్రజలు ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వల్లెపు ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ కిషన్‌పురలో ఫ్రంట్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదలు కలిసి 93 శాతం జనాభా ఉంటుందని తెలిపారు. ఆరు దశాబ్దాలుగా సాగిన ఉద్యమంలో బహుజన శ్రామిక వర్గాల బిడ్డల బలిదానాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైందని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో 5శాతం ఉన్న ఆధిపత్య కులం నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పాలిస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తోందని విమర్శించారు. సమావేశంలో దుస్స జనార్దన్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ ఎండీ.రహ్మత్ అహ్మద్, దొమ్మాటి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ మంద వీరస్వామి, బండి మొగిలి, భూమయ్య, మాస్ సావిత్రి, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, గద్దం నాగార్జున, మంద రవి మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉపేందర్ రెడ్డి

నగరంలో నేడు

విద్యుత్ సరఫరా నిలిపివేత

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని సోమవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని నిరూప్‌నగర్ తండా, రైల్వే గేట్, సుబ్బయ్యపల్లి ప్రాంతాల్లో మరమ్మతులు కొనసాగుతున్నందున విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

హన్మకొండ కల్చరల్: టీటీడీ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఏకశిలపార్కు బాలసముద్రంలోని సీతారామ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం 9గంటలకు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి కోరారు. ఈమేరకు సంబంధించిన ప్రచార బ్యానర్‌ను దేవాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ కార్యక్రమ నిర్వాహకులు రామిరెడ్డి కృష్ణమూర్తి, అరుణరెడ్డి, స్వాతి, అలయ అర్చకులు డింగిరి శ్రీనివాస్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కికెట్ టోర్నీ

వరంగల్ స్పోర్ట్స్: బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రావణ్‌కుమార్ పటేల్, సంతోష్, తిరుపతి తెలిపారు. ఈమేరకు కేయూ మైదానంలో క్రికెట్ టోర్నీ బ్రోచర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ క్రీడా మైదానంలో ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు కొనసాగనున్న పోటీల్లో పాల్గొనే జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. విజేత జట్టుకు రూ.5వేలు, రన్నరప్ జట్టుకు రూ.2,500ల నగదు పురస్కారంతో పాటు ట్రోఫీలు అందజేయనున్నట్లు వివరించారు.

ఆటో కార్మికులకు అండగా ఉంటా



ఆటో అడ్డాను ప్రారంభిస్తున్న వినయ్‌భాస్కర్

హన్మకొండ: ఆటో కార్మికులకు అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండలోని అంబేడ్కర్ కూడలిలో మన తెలంగాణ యూనియన్ అడ్డాను చీఫ్‌విప్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ అంబేద్కర్ క్రాస్ రోడ్డు అడ్డా అధ్యక్షుడు వెంకన్న, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చీఫ్‌విప్‌ను కలిసిన క్రెడాయి కమిటీ సభ్యులు

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను క్రెడాయి హనుమకొండ జిల్లా నూతన కమిటీ సభ్యులు హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్‌కు క్రెడాయ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డితో పాటు కార్యవర్గం సభ్యులు పుష్పగుచ్ఛం అందించగా, వారిని చీఫ్‌విప్ సన్మానించారు.

తెలంగాణ గౌడ సంఘం నేతలకు సన్మానం

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, సెక్రటరీ తీగల లక్ష్మణ్‌గౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన వెంకటేశ్వర్లు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, తదితరులు చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

పేదల సంక్షేమమే రోటరీ క్లబ్ ధ్యేయం



నూతన అధ్యక్ష, కార్యదర్శులతో ప్రతినిధులు

ఖిలా వరంగల్: విద్యార్థులు, పేదల సంక్షేమమే రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ధ్యేయం అని జిల్లా మాజీ గవర్నర్ పాటిబండ్ల సాంబశివరావు, కొంపెల్లి ప్రభాకర్, మాజీ గవర్నర్, ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ సీ.శరత్‌బాబు అన్నారు. వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ భవనంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అసిస్టెంట్ గవర్నర్ సంద్రు శ్రీకాంత్ అధ్యక్షతన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ఇటీవల ఏకగ్రీవంగా నియమితులైన రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ నూతన అధ్యక్షుడు మామిడాల రమేష్‌బాబు, కార్యదర్శి బండి మన్మోహన్‌రెడ్డి, కోశాధికారి ఎనపోతుల విజయ్‌కుమార్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధ్యక్షుడు మామిడాల రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ ఏడాది కార్యవర్గ సహకారంతో సామాజిక సేవలను మరింతగా విస్తరించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ వరంగల్ ప్రతినిధులు శివప్రసాద్, రాజయ్య, రాజగోపాల్, శివ వెంకన్న, సుధాకర్, నర్సింహరావు, భాస్కర్ రెడ్డి, రవీందర్ కుడికాల వెంకన్న, వెంకన్న, భూపతి కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విలీన గ్రామాల అభివృద్ధే లక్ష్యం

మామునూరు: విలీన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వరంగల్ 43వ డివిజన్ టీచర్స్ కాలనీ, వినాయకనగర్ కాలనీల్లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. అనంతరం, రూ.5 లక్షలతో చేపట్టిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు ఖిలా వరంగల్ మండలం అల్లీపురం గ్రామానికి చెందిన ఆవునూరి బుచ్చయ్యకు రూ.60 వేలు, ముప్ప విజయలక్ష్మికి రూ.16 వేల చొప్పున మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్‌ను గ్రామశాఖ అధ్యక్షుడు పోతుగంటి రాజశేఖర్‌తో పాటు గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదుల అరుణ, 44వ డివిజన్ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, దర్గా పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ వనంరెడ్డి, కాజీపేట మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ కంకణాల సంపత్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ముప్ప సతీష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అల్లీపురం గ్రామస్తులు

వైద్యుల సేవలు అభినందనీయం

విద్యారణ్యపురి: ప్రాణదాతలు వైద్యుల అని, ఆర్థిక వ్యవస్థ అంబాసిడర్లు చార్టెడ్ అకౌంటెంట్లు అని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ అన్నారు. వాసవి క్లబ్ క్వీన్ వనిత హనుమకొండ అధ్యక్షురాలు తాటికొండ కృష్ణవేణి అధ్యక్షతన హనుమకొండలోని కాకతీయ కాలనీలో సీతారామాంజనేయ దేవస్థానంలో డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్ల డేను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవంతో సమానమైన వృత్తి.. వైద్య వృత్తి అని తమ, పర అనే భేదం లేకుండా ప్రతీ ఒక్కరిని ఒక్కదృష్టితో చూడడం గొప్పలక్షణం అని కొనియాడారు. చార్టెడ్ అకౌంటెంట్ వృత్తి కూడా గౌరవప్రదమైనదని పేర్కొన్నారు. ప్రజల్లో వ్యక్తిగత ఆర్థిక క్రమశిక్షణపై ప్రజలకు అవగాహన కల్పించంలో సీఏలదే కీలకపాత్ర అని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ గన్ను కృష్ణమూర్తి, ప్రముఖ సర్జన్ డాక్టర్ వినరేష్‌కుమార్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ మౌనికను సన్మానించారు. కార్యక్రమంలో రీజియన్ ప్రథమ మహిళా వల్లాల శైలజ, క్లబ్ కార్యదర్శి గట్టు ధనలక్ష్మి, కోశాధికారి జిడిగల అర్చన, క్లబ్ సభ్యులు నాగరాణి, సౌజన్య, అర్చన, సంధ్య, భవాని, విశాలక్ష్మి, విజయలక్ష్మి, మంజుల, సత్యవతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పృథ్వీరాజ్

సంక్షిప్తంగా

మత సామరస్యానికి ప్రతీక ఈద్ మిలాప్



ఈద్ మిలాప్‌లో మాట్లాడుతున్న అబ్దుల్లా

వరంగల్: మత సామరస్యానికి ఈద్ మిలాప్ ప్రతీక అని మసీదు జిక్రా అధ్యక్షుడు అబ్దుల్లా అన్నారు. ఎల్‌బీనగర్ రహ్మత్‌పురలోని మసీదు జిక్రాలో ఈద్ మిలాప్‌ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ ఐక్యతే సర్వమతాల గ్రంథాల సారాంశమని వివరించారు. ఎల్లప్పుడూ అన్ని మతాల వారు ఐక్యతతో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మత పెద్దలు అబ్దుల్ సత్తార్, మౌలానా అతివుర్ రహమాన్, మసీదు బాధ్యులు హిమాయత్ అలీ, మక్తార్, ఖైసర్, అబ్జల్, ఖాదర్, కాలేద్, జావీద్ పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

హన్మకొండ: రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జయపాల్ రెడ్డి కోరారు. హనుమకొండ హంటర్‌రోడ్డులో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌ను రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ బాధ్యులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. అనంతరం జయపాల్ రెడ్డి మాట్లాడుతూ 2018లో ఎన్నికల మేనిఫెస్టోలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారని గుర్తుచేశారు. ఈ మేరకు ఇచ్చిన మాటను కేసీఆర్ నిలుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ బాధ్యులు మర్రి యాదవరెడ్డి, రెంటాల కేశవ రెడ్డి, నరహరి తిరుపతి రెడ్డి, మారం తిరుపతి రెడ్డి, చింతలపూడి హరికృష్ణారెడ్డి, నర్సింహరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిషన్‌రెడ్డి, వెంకట రంగారెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయాలని కిషన్‌రెడ్డికి వినతి

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ కోరారు. ఈమేరకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. హనుమకొండకు ఆదివారం వచ్చిన మంత్రి కిషన్‌రెడ్డిని వారు కలిసి విజ్ఞప్తి చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు మంద కుమార్ మాదిగ, సోమశేఖర్, జన్ను దినేష్, బి.మహేందర్, గద్దల సుకుమార్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాజీపేట రూరల్: ఫాతిమానగర్ గాయత్రి గ్రాండ్ హోటల్‌లో కాజీపేట డీజిల్‌కాలనీలోని శ్రీసత్య సాయి ఉన్నత పాఠశాలకు చెందిన 1997 –98వ సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి ప్రధానోపాధ్యాయుడు శ్యామలాంబ శ్రీనివాస్‌రావు, గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, చారి, సతీష్‌పాల్, నసీరుద్దీన్, మహేందర్‌రెడ్డి, మురళీకృష్ణ, గోపాల్, చంద్రమోహన్, ఖాసీం, షమీమ్, పూర్వ విద్యార్థులు ఎం.శ్రీనివాస్, శ్రీధర్, రవికుమార్, ప్రశాంత్, కిషోర్, విక్రం, రమాకాంత్, ప్రవీణ్, అజ్గర్, రంజిత్, కిరణ్, యాదగిరి, స్వామినాథ్, మల్లిక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వీధి లైట్ల పనులు ప్రారంభం

ఖిలా వరంగల్: వరంగల్ 17వ డివిజన్‌లోని ఆదర్శ నగర్, వసంతాపూర్, స్తంభంపల్లి, దూపకుంట, గాడిపెల్లి, బొల్లికుంట గ్రామాల్లో రూ.85 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న వీధి దీపాల (స్ట్రీట్ లైట్ల) పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ విలీన గ్రామాల్లో వెలుగులు నింపేందుకు పనులను ప్రారంభించినట్లు వివరించారు. కార్యక్రమంలో దామోదర్, బాబురావు, కత్తెరశాల కుమారస్వామి, కడిదల చంద్రమౌళి, యాదగిరి, సురేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

హసన్‌పర్తి: ఖమ్మంలోని జనగర్జన సభకు హసన్‌పర్తి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జెండా ఊపి కారును దేవస్థాన మాజీ చైర్మన్ జె.రవి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గౌరె కిరణ్ ప్రారంభించారు. తరలి వెళ్లిన వారిలో డివిజన్ అధ్యక్షులు కిరణ్, ఆరెల్లి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పుల్లా రవిందర్, నాయకులు కోడెల మురళి, దూడల ప్రకాశ్, జన్ను రమేష్, తాళ్ల మధు తదితరులు ఉన్నారు.

దయానంద కాలనీ నుంచి..

వరంగల్ చౌరస్తా: ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభకు ఇక్కడి నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. వరంగల్ దయానందకాలనీ నుంచి బహిరంగ సభకు వెళ్లే కార్ల ర్యాలీని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాజర్, కూచన రవీందర్ తరలివెళ్లారు.

వాకర్స్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రం

విద్యారణ్యపురి: సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఎల్లమ్మ దేవాలయ పరిసర ప్రాంతాల్లో పరిసరాలను ఆదివారం పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి, బాధ్యులు అనంత్, రమేష్, నర్సయ్య, రాపర్తి లక్ష్మయ్య, డాక్టర్ సాంబమూర్తి, రాములు, రాపర్తి సురేష్, సత్యనారాయణ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత గ్రంథాల పంపిణీ

మామునూరు: గురుపౌర్ణమిని పురస్కరించుకుని జ్ఞాన ధర్మప్రచార కార్యక్రమంలో భాగంగా ఖిలా వరంగల్ మండలం మామునూరులో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక ఎలకతుర్తి కమిటీ అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా భగవద్గీత గ్రంథాలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట్, రేవతి, రాధ, కీర్తన్‌సింగ్, సాకేత్‌సింగ్, రాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా



నిరసన తెలుపుతున్న నాయకులు, స్థానికులు

కాజీపేట అర్బన్: రోడ్డు పనులు పూర్తి చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో న్యూశాయంపేటలో స్థానికులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కాజీపేట మండల కార్యదర్శి తొట్టి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ 31వ డివిజన్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రైల్వే ట్రాక్ వరకు రోడ్డు నిర్మాణానికి ఏడాది క్రితం చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారని తెలిపారు. ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణం పూర్తికాలేదని విమర్శించారు. దాంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో చిగురు శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, లక్ష్మణ్, వసంత, రాణి, కవిత, రమ్య తదితరులు పాల్గొన్నారు.

జాతి అభ్యున్నతికి పాటుపడాలి



మెపా హనుమకొండ జిల్లా నూతన కమిటీ సభ్యులు

హన్మకొండ: జాతి అభ్యున్నతికి, ముదిరాజ్ విద్యార్థుల ఉన్నతికి సభ్యులు పాటుపడాలని ముదిరాజ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ కోరారు. హనుమకొండ ఎన్జీవోస్‌కాలనీలోని మెపా రాష్ట్ర కార్యాలయంలో హనుమకొండ జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్ ఆదివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా భూమా భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా నిమ్మల దేవేందర్ ముదిరాజ్, కోశాధికారిగా పిట్టల రమేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా బొల్లి విజేందర్, అమ్మగామి శ్యామ్ సుందర్, సార సతీష్, సంయుక్త కార్యదర్శులుగా కేశబోయిన కోటేశ్వర్ రావు, ఇట్టబోయిన నాగరాజు, సుంచు ప్రశాంత్, బండి కోటేశ్వర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా తాళ్ల రవి, కార్యవర్గ సభ్యులుగా బండి సురేష్, కుక్కల శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా మట్టెపల్లి చంద్రశేఖర్, మండల సమ్మయ్యను నియమించినట్లు శ్రీనివాస్ వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు గుండాల మదన్ కుమార్, కట్ల శ్రీనివాస్, ఉడుత మహేందర్, బోనాల రమేష్, సత్తయ్య, సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, చంద్రశేఖర్, పోతిరెడ్డి సత్తయ్య, తక్కళ్ల నరేష్ పాల్గొన్నారు.

నీలం తుకారాం సేవలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న బాధ్యులు

హన్మకొండ చౌరస్తా: ముదిరాజ్ జాతి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన నీలం తుకారాం సేవలు చిరస్మరణీయమని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవు సాంబయ్య అన్నారు. తుకారాం వర్ధంతి సభను హనుమకొండ ములుగురోడ్డు సమీపంలోని మత్స్యశాఖ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుస్సా మల్లేషం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్, అర్బన్ కార్యదర్శి పులి రజనీకాంత్, యాట సత్యనారాయణ, భయ్యా శోభన్, పులి మధుసూదన్, పులి రాజు, సదానందం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.